


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
మే 4, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# ఉగ్రవాదంపై నిర్ణయాత్మక చర్యలు

## ముష్కరులను, వారి మద్దతుదారులను వదిలిపెట్టం

## ప్రధాని నరేంద్ర మోదీ పునరుద్ఘాటన

## అంగోలా అధ్యక్షుడు లోరెన్సోతో సమావేశం

## ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం చేసుకోవాలని నిర్ణయం

న్యూఢిల్లీ: భారత్, ఆఫ్రికన్ యూనియన్ ప్రగతిశీల భాగస్వామ్యపక్షాలు అని ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. గ్లోబల్ సౌత్‌కు ఇరుపక్షాలు మూలస్తంభాలని చెప్పారు. ఆయన శనివారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో సమావేశమయ్యారు. పలు కీలక అంశాలపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సంప్రదాయ వైద్యం, వ్యవసాయం, సాంస్కృతిక సహకారం వంటి రంగాల్లో భారత్%-%అంగోలా మధ్య అవగాహనా ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. అనంతరం ఇరువురు నేతలు ఉమ్మడిగా మీడియాతో మాట్లాడారు. ఉగ్రవాదాన్ని సహించే ప్రసక్తే లేదని ప్రధాని మోదీ మరోసారి తేల్చిచెప్పారు. పహల్గాంలో పర్యాటకులను పొట్టనపెట్టుకున్న ముష్కరులను, వారి మద్దతుదారులను శిక్షించడం తథ్యమని స్పష్టంచేశారు. ఉగ్రవాదులపై దృఢమైన, నిర్ణయాత్మక చర్యలు చేపట్టేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలు, అంతరిక్ష సాంకేతికత వంటి అంశాల్లో ఇండియా శక్తిసామర్థ్యాలను అంగోలాతో పంచుకుంటామని చెప్పారు. ఆరోగ్య సంరక్షణ, వజ్రాల ప్రాసెసింగ్, ఎరువులు, ఖనిజాల విషయంలో అంగోలాతో సంబంధాలు మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అంతకుముందు అంగోలా అధ్యక్షుడు లోరెన్సోకు రాష్ట్రపతి భవన్ వద్ద రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ సాదర స్వాగతం పలికారు. అనంతరం రాజ్‌ఘాట్ వద్ద మహాత్మా గాంధీకి లారెన్సో ఘనంగా నివాళులర్పించారు. భారత్%-%అంగోలా మధ్య దౌత్య సంబంధాలు 1985లో ప్రారంభమయ్యాయి. ఆఫ్రియన్ యూనియన్‌కు ఈ ఏడాది అంగోలా దేశమే నేతృత్వం వహిస్తోంది. నాలుగు రోజుల పర్యటన



నిమిత్తం లోరె న్సో గురువారం భారత్‌కు చేరుకున్నారు. అంగోలా సైనిక దళాల ఆధునీకరణకు తమ వంతు సహకారం కచ్చితంగా అందిస్తామని ప్రధాని మోదీ స్పష్టంచేశారు. ఇందుకోసం 200 మిలియన్ డాలర్ల(రూ.1,691 కోట్లు) రుణంగా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అధ్యక్షుడు లోరెన్సో పర్యటన భారత్%-%అంగోలా మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త దిశను నిర్దేశిస్తుందని, భారత్%-%ఆఫ్రికా నడుమ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు.




# బోర్డర్‌లో టెన్షన్.. బీఎస్ఎఫ్ అదుపులో పాక్ సైనికుడు

న్యూఢిల్లీ: రాజస్తాన్‌లో భారత్%-%పాకిస్తాన్ సరిహద్దుల వద్ద పాక్ ఆర్మీ అధికారి ఒకరు బీఎస్ఎఫ్ జవాన్లకు పట్టుబడ్డారు. అతడిని వెంటనే కస్టడీలోకి తీసుకున్నామని బీఎస్ఎఫ్ తెలిపింది. పదిహేను రోజుల క్రితం, ఏప్రిల్ 23న బీఎస్ఎఫ్ జవాను పూర్ణం కుమార్ పాక్ భూభాగంలోకి పొరపాటున ప్రవేశించి అక్కడి జవాన్లకు దొరికిపోవడం తెల్సిందే. భారత బలగాలు తీవ్ర నిరసన తెలిపినప్పటికీ ఆయన్ను తిరిగి అప్పగించేందుకు పాక్ అధికారులు నిరాకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. ఇదిలా ఉండగా.. భారత్, పాక్ సరిహద్దుల్లో పాకిస్తాన్ ఆర్మీ కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. తాజాగా పదో రోజు కూడా దాయాది ఆర్మీ కాల్పులు జరిపింది. వాస్తవాధీన రేఖ వద్ద కుప్వారా, పూంచ్‌ర, అక్నూర్ సెక్టార్‌లో పాకిస్తాన్ ఆర్మీ కాల్పులకు తెగబడింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ కవ్వింపులకు దిగింది. దీంతో, భారత సైన్యం పాకిస్తాన్ కాల్పులను తిప్పికొట్టింది. ధీటుగా బదులిచ్చింది.

### రెచ్చగొట్టేలా పాక్ క్షిపణి పరీక్షలు..

మరోవైపు.. పహల్గాం ఉగ్ర దాడితో అసలే దెబ్బ తిన్న పులిలా ఉన్న భారత్‌ను మరింత రెచ్చగొట్టేలా పాక్ వ్యవహరిస్తోంది. ఉద్రిక్తతలు తారస్థాయికి చేరిన వేళ క్షిపణి పరీక్షలకు దిగింది. 450 కి.మీ. రేంజ్‌తో కూడిన అబ్దాలీ సర్ఫేస్ టు సర్ఫేస్ బాలిస్టిక్ క్షిపణి వ్యవస్థను పరీక్షించినట్టు పాక్ సైన్యం శనివారం ప్రకటించుకుంది. పైగా, ఇది 'సింధూ విన్యాసా'ల్లో భాగమంటూ గొప్పలకు పోయింది. ఇది అద్భుతమంటూ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ, ప్రధాని షహబాజ్ షరీఫ్ సైన్యాన్ని అభినందనలతో ముంచెత్తారు. ఈ ఉదంతంపై భారత్ మండిపడింది. దీన్ని కచ్చితంగా రెచ్చగొట్టే చర్యగానే పరిగణిస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి.

# రహదారుల అభివృద్ధితోనే పెట్టుబడులు సాధ్యం



## తెలంగాణలో రహదారుల విస్తరణకు కృషి

## రేపు హైదరాబాద్‌కు కేంద్రమంత్రి గడ్కరీ రాక

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

2లో



# కేంద్రం కులగణన నిర్ణయం

## రాష్ట్ర ప్రభుత్వం విజయం: భట్టి

ఖమ్మం: కేంద్ర ప్రభుత్వం కులగణనపై తీసుకున్న తాజా నిర్ణయం తెలంగాణ ప్రభుత్వ విజయానికి నిదర్శనమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలోని మల్లన్నపాలెం గ్రామంలో రామలింగేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటిగా కులగణన చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టు-కుని ప్రభుత్వం అన్ని నిర్ణయాల్లో

మిగతా 2లో

# 42 సార్లు ఢిల్లీ వెళ్లినా ఏం లాభం

## ఉపాధి కూలీల పనిదినాలు తగ్గినా పట్టింపేది

## సిఎం రేవంత్‌పై హరష్ రావు విమర్శలు



హైదరాబాద్: ఉపాధి హామీ పనిదినాలు 2024-25 సంవత్సరానికి 12.22 కోట్ల నుంచి 6.5 కోట్లకు తగ్గాయని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 42 సార్లు దిల్లీ వెళ్లినా ఉపాధి పనిదినాలు సగం తగ్గాయని విమర్శించారు. విషయం తెలిసినా కాంగ్రెస్, భాజపా ఎంపీలు మౌనంగా ఉన్నారని మండిపడ్డారు. ఉపాధి హామీ కూలీల వేతనాలు 4 నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. వెంటనే కూలీల పనిదినాలు పెంచాలని, బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 42 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టినా.. తెలంగాణకు సాధించింది ఏం లేదని హరీష్‌రావు విమర్శించారు. ఈ మేరకు శనివారం ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణకు

మిగతా 2లో



# తెలంగాణలో మూడ్రోజులు వర్షాలు

## పలు జిల్లాలకు వాతావరణశాఖ హెచ్చరిక

హైదరాబాద్: తెలంగాణలో వాతావరణం ఒక్కోలా మారిపోతుంది. అప్పటి వరకు వేడి గాలులు, ఎండవేడిమితో అల్లాడిపోతున్న ప్రజలకు సాయంత్రం కాగానే చల్లటి వాతావరణం ఉపశమనాన్ని ఇస్తోంది. అంతేకాకుండా ఉన్నట్టుండి వర్షాలు కూడా పడుతున్నాయి. ఉదయం ఎండగా

మిగతా 2లో

# మద్దతు ధరలు లేక రోడ్డెక్కుతున్న అన్నదాతలు

రైతుల ఆందోళనలను పట్టించుకోని చంద్రబాబు

ఎక్స్ వేదికగా వైఎస్ జగన్ విమర్శలు

2లో



# ధాన్యం దిగుబడుల్లో తెలంగాణ నంబర్ వన్

## రైతులకు అందిస్తున్న సహకారంతోనే సాధ్యం

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

హనుమకొండ: ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న సానుకూల వైఖరికి ధాన్యం దిగుబడే నిదర్శమని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నీటిపారుదల, పౌరసరఫరాల శాఖలపై హనుమకొండ కలెక్టరేట్‌లో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీని చరిత్రాత్మక అంశంగా పేర్కొన్నారు. సన్నబియ్యం పంపిణీకి మించిన సంక్షేమ పథకం మరొకటి లేదన్నారు. అర్హులైన పేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. కలెక్టర్ వెరిఫై చేసిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వబోతున్నామని.. రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో చారిత్రక, విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలోని

మిగతా 2లో



# జిన్‌పింగ్‌కు టెన్షన్.. చైనా అధికారులకు అమెరికా ట్రాప్?




వాషింగ్టన్: చైనా అధికారులను బుట్టలో వేసుకునేందుకు అమెరికా గూఢచార సంస్థ సీఐఏ ఎప్పటికప్పుడు కొత్త దారులు వెదుకుతోంది. అధ్యక్షుడు జిన్‌పింగ్ పాలనలో తమ భద్రత గురించి ఆందోళన చెందే చైనా అధికారులు తమతో కలిసి పనిచేయాలంటూ అమెరికా గూఢచార విభాగం సీఐఏ తాజాగా పిలుపునిచ్చింది. అలాంటి వారు తమను సంప్రదించాలని కోరింది. చైనాలో వారికి భద్రత ఇస్తామని తెలిపింది. ఇందుకు సంబంధించి చైనా అధికార భాష మాండరిన్‌లో రూపొందించిన వీడియోలను తాజాగా యూట్యూబ్, ఎక్స్‌లలో విడుదల చేసింది. ఈ రిక్రూట్‌మెంట్ వీడియోలకు విడుదలైన మొదటి రోజే 50 లక్షల వ్యూస్ రావడం గమనార్హం. ఒక వీడియోలో కమ్యూనిస్ట్ పార్టీ ప్రభుత్వంలో ఎంతో నిజాయతీతో పనిచేస్తున్న ఓ వ్యక్తి.. 'పార్టీలోని అంతర్గత కుమ్ములాటలు, వాటి వల్ల తన కుటుంబ భద్రత ప్రమాదంలో పడిందని ఆందోళన చెందుతుంటాడు. వీడియోలో నేపథ్య సంగీత తీవ్రత పెరుగుతుండగా అతడు..'నేను ఏ తప్పూ చేయలేదు. నేను భయంతో జీవించలేను..!'అంటూ తన స్మార్ట్‌ఫోన్‌తో సీఐఏను సంప్రదించే ప్రయత్నం చేస్తుంటాడు. సీఐఏ చిహ్నం కనిపించడంతో రెండు నిమిషాల నిడివిగల ఈ వీడియో ముగుస్తుంది. వీడియో కింద ఉన్న లింక్‌లో సీఐఏ అంటూ నకిలీ ఖాతాలుంటాయనే హెచ్చరికతోపాటు, సురక్షితంగా సంప్రదించడంపై సూచనలుంటాయి. ఈ వీడియోలపై సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్ స్పందించారు. కొత్తగా కొన్ని దేశాల్లో ముఖ్యంగా చైనాలో మనుషులను నియమించుకుని గూఢచర్య కార్యకలాపాలు ముమ్మరం చేయనున్నట్లు తెలిపారు. గూఢచర్యం కోసం అమెరికా అధికారులను చైనా వాడుకుంటున్నట్లు ఇటీవల వార్త లు వచ్చిన నేపథ్యంలో ఆయనీ వ్యాఖ్యలు చేశారు. ఆర్థికంగా, సైనికంగా, సాంకేతికత పరంగా ప్రపంచంపై ఆధిపత్యం చలాయించాలని చైనా కుట్రలు పన్నుతోందని తెలిపారు. ఇటువంటి బెడదపై తగురీతిలో స్పందిస్తామన్నారు. అందులో భాగంగానే ఈ వీడియోలను విడుదల చేశామని చెప్పారు. ఇటీవలే సీఐఏ కొరియన్, మాండరిన్, ఫార్సి భాషల్లో సీఐఏను సంప్రదించడమెలాగో వివరిస్తూ వీడియోలు విడుదల చేసింది. మూడేళ్ల క్రి తం రష్యన్ భాషలో నూ ఇలాంటి వీడియోనే సీఐఏ విడుదల చేయడం గమనార్హం.



## ప్రపంచ యాత్రికుడు అన్వేష్‌పై కేసు

హైదరాబాద్ : ప్రముఖ యూట్యూబర్ 'నా అన్వేషణ' అన్వేష్‌పై సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమో దైంది. తెలంగాణ డీజీపీతో పాటు పలువురు ప్రముఖులపై తప్పు డు వ్యాఖ్యలు చేశాడనే అభియోగం అతనిపై నమోదు అయినట్లు సమాచారం. ప్రపంచ దేశాలన్నీ చుట్టేస్తూ.. తెగ ఎంజాయ్ చేసేస్తూ.. ఆ వీడియోలను అప్‌లోడ్ చేస్తూ పాపులారిటీతో పాటు డబ్బూలు సంపాదించుకుంటున్నాడు అన్వేష్. అయితే.. తాజాగా బెట్టింగ్ యాప్‌ల ప్రచారం పేరుతో.. తెలంగాణ డీజీపీ జితేందర్, మెట్రో ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి, ఐఏఎస్ అధికారులు శాంతికుమారి, దాన కిశోర్, వికాస్‌రాజు తదితరులు రూ.300 కోట్లు కొట్టేశారంటూ ఓ వీడియో ద్వారా అతను వ్యాఖ్యలు చేశా రట. అయితే అన్వేష్ అవాస్తవ, తప్పుడు సమాచారం ప్రచారం చేశారంటూ పోలీసులు సుమోటోగా ఎఫ్ఐ ఆర్ నమోదు చేశారు. ప్రజల్లో గందరగోళం సృష్టించాలనే ఉద్దే శంతో ప్రభు త్వ అధికారులు, చట్టబద్ధమైన సంస్థల ప్రతిష్ఠను దెబ్బతీ సేందుకు.. పరువుకు భంగం కలిగించేలా వీడియో ఉంది. అధికారుల విశ్వసనీయతను దెబ్బతీసేలా.. ప్రభుత్వం మీద వ్యతిరేకత, ద్వేషాన్ని కలిగించేలా ఆ వీడియో ఉంది. తప్పు డు సమాచారాన్ని వ్యాప్తి చేసేలా వీడియో చేసిన కంటెంట్ క్రియే టర్ అన్వేష్ మీద చర్యలు తీసుకోవాలి అని సైబర్‌క్రైమ్ ఠాణా కానిస్టేబుల్ ఫిర్యాదు చేశారు. దీంతో సైబర్ పోలీసులు అన్వే ష్‌పై కేసు నమోదు చేశారు. దీనిపై అన్వేష్ ఎలా స్పందిస్తాడో చూడాలి.

## మొదటి పేజి తరువాయి

### కేంద్రం కులగణన నిర్ణయం

కులగణనను పరిగణనలోకి తీసుకుంటుందన్నారు. కులగణన సర్వే ఫలితాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలన్న డిమాండ్ చేసిన సంగతి ఆయన గుర్తు చేశారు. కానీ అప్పట్లో కేంద్రం స్పందించకపోయినప్పటికీ, ఇప్పుడు ప్రజల ఒత్తిడికి తలొగ్గి కులగణన చేపట్టేందుకు ఒప్పుకున్నట్లు- తెలిపారు. ఇన్నాళ్లు రాష్ట్రంలో జరిగిన కులగణనను విమర్శించిన బీజేపీ ఇప్పుడు అదే మార్గాన్ని అనుసరించడాన్ని సానుకూల పరిణామంగా అభివర్ణించారు. రాష్ట్రంలోని బీసీలు ఎల్లప్పుడూ ప్రభుత్వానికి అండగా నిలవాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

### తెలంగాణలో మూడ్రోజులు వర్షాలు

ఉంటూ.. సాయంత్రం వేళల్లో ఆహ్లాదకరమైన వాతావరణంతో ప్రజలకు ఊరట కలిగిస్తోంది. ఇదిలా ఉండగా.. తెలంగాణలో వర్షాలపై వాతావరణ శాఖ కీలక ప్రకటనచేసింది. పలు జిల్లాల్లో భారీ వర్షాలు ముంచెత్త నున్నట్లుపేర్కొంది. రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఉత్తర, దక్షిణ ద్రోణి ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉదయం పూట ఎండలు దంచికొట్టినప్పటికీ సాయంత్రం వేళల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని.. ఈదురుగాలులతో కూడిన వర్షం పడనున్నట్లు- వెదర్ రిపోర్ట్ చెబుతోంది. రాష్ట్రంలో ఏయే జిల్లాలో వర్షాలు పడతాయనే విషయాన్ని కూడా వాతావరణ వాఖ ప్రకటించింది. ముఖ్యంగా ఖమ్మం, మహబూబాబాద్ నల్లగొండ, వరంగల్, జనగాం, సూర్యాపేట, కొత్తగూడెం, ములుగు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఎక్కువగా ఉంది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తమంగా ఉండగాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. మరోవైపు అకాల వర్షాలకు రైతులు అల్లాడిపోతున్నారు. ఇటీ-వల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షం కురవగా.. పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికి రాకముందే వర్షానికి దెబ్బతినడంతో రైతులు బాధ వర్ణణాతీతమనే చెప్పుకోవాలి. ఈదురుగాలలు, ఉరుములు, మెరుపులతో పాటు- వడగళ్ల వర్షంతో పంటలకు అపారనష్టం వాటిల్లింది.

## రహదారుల అభివృద్ధితోనే పెట్టుబడులు సాధ్యం

**హైదరాబాద్:** రహదారులు అభివృద్ధి చెందినప్పుడే పెట్టుబడులు వస్తాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. భారత్ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పదేళ్లుగా జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 5న కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ తెలంగాణకు రానున్నారు. 5,416 కోట్ల రూపాయలతో 26 ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాలు జరగనున్నాయి. నితిన్ గడ్కారీ అదిలాబాద్ , హైదరాబాద్‌లో నిర్వహించనున్న కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా తెలంగాణలో మౌలిక వసతుల అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని అన్నారు. రహదారుల అనుసంధానం అన్నింటికంటే ముఖ్యమైనదని చెప్పారు. వాజ్ పేయీ హయాంలో స్వర్ణ చతుర్భుజి పథకాన్ని తెచ్చారని, రోడ్ల నిర్మాణంపై లక్షల కోట్లు ఖర్చు ఎందుకని ఆనాడు కొందరు విమర్శించారని అన్నారు. మోడీ ప్రభుత్వం వచ్చాక రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేసిందని, కనెక్టివిటీ- కోసం మోడీ ప్రభుత్వం ఎక్కువ నిధులు ఖర్చుపెడుతోందని పేర్కొన్నారు. పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలకు రహదారులు నిర్మిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్- శ్రీశైలం మధ్య ప్రయాణ సమయం తగ్గించేలా రోడ్లు నిర్మాణం జరుగుతుందని తెలియజేశారు. హైదరాబాద్-విజయవాడ మధ్య ఆరు లైన్ల రహదారికి యత్నిస్తున్నామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం మౌలిక వసతుల అభివృద్ధి కోసం లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. గత 10 సంవత్సరాలలో జాతీయ రహదారుల నిర్మాణం వేగంగా సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే, అన్ని రాష్ట్రాలరాజధానులను జాతీయ రహదారులతో అనుసంధానం చేయడానికి కేంద్రం కృషి చేస్తున్నది. ఈ నిర్మాణం వెనుక ఉన్న ముఖ్యమైన అంశం తెలంగాణలో జాతీయ రహదారుల విస్తరణ. 2014 వరకు రాష్ట్రంలో 2,500 కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉండగా, ప్రస్తుతం 5,200 కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉన్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ విస్తరణ తెలంగాణలోని 32 జిల్లా కేంద్రాల గుండా జాతీయ రహదారుల అనుసంధానానికి తోడ్పడిందని అన్నారు. హైదరాబాద్-శ్రీశైలం రోడ్డు నిర్మాణం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం ద్వారా ప్రయాణానికి సంబంధించిన దూరం తగ్గించబడుతుంది. దీనితో పాటు-, హైదరాబాద్-విజయవాడ మధ్య జాతీయ రహదారికి 6 లేన్‌ల నిర్మాణం కూడా జరుగుతుందని ఆయన చెప్పారు. జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతున్న ప్రాంతాల్లో కొన్ని చోట్ల భూ సేకరణ సమస్యలు తలెత్తుతున్నాయి. భూ సేకరణ ఆలస్యం అయితే, నిర్మాణం కూడా ఆలస్యం అవుతుందని కిషన్ రెడ్డి తెలిపారు. ఎంత త్వరగా భూమి సేకరించబడితే, అంత త్వరగా రహదారుల నిర్మాణం పూర్తి అవుతుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వేలాదిమంది కోట్లతో వందల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం జరుగుతుంది. తెలంగాణకు సంబంధించి 5 ప్రధాన కారిడార్ల నిర్మాణానికి లక్ష కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని కిషన్ రెడ్డి తెలిపారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం

### అవినీతికి చోటు లేకుండా కఠిన చర్యలు

### పేదలకే ఇళ్లు దక్కేలా చూసే బాధ్యత మీదే

### యువ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి సూచన



**హైదరాబాద్:** పేదోడి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది రూ.22వేల కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని ప్రకటించారు. పైలట్ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం చురుగ్గా జరుగుతోందని అన్నారు. మిగిలిన గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక కొద్ది రోజుల్లోనే పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ లో శిక్షణ పొందిన అసిస్టెంట్ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం సర్టిఫికెట్లు అందజేశారు. హౌసింగ్ కార్పొరేషన్‌లో 350 మంది ఔట్ సోర్సింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లకు ఆరు రోజులపాటు అధికారులు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న అసిస్టెంట్ ఇంజనీర్లకు సర్టిఫికెట్లు- అందజేశారు. అలాగే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో 21 మందికి ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది. గ్రేడ్ - 2లో పనిచేస్తున్న10 మంది సబ్ రిజిస్ట్రార్లను గ్రేడ్-1కి, సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న 11 మందికి గ్రేడ్-2 పదోన్నతులు కల్పించింది. పదోన్నతులు పొందిన ఉద్యోగులకు సర్టిఫికెట్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందరభంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లలో ఎక్కడ అవినీతి జరిగినా సహించేది లేదన్నారు. అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు సక్సెస్ కావాలంటే యువ ఇంజినీర్ల పాత్ర కీలకమన్నారు. ఇందిరమ్మ ఇండ్లకోసం శిక్షణ పూర్తిచేసుకున్న 390 మందియువ అసిస్టెంట్ ఇంజనీర్లంతా ఇందుకు కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలా? ఇతర పార్టీలా అన్ని పార్టీల వారికి.. అర్హులైన పేదలకే ఇండ్లు ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పేదవారికి అందాలంటే అది పేద కుటుంబాల నుంచి వచ్చిన యువ ఇంజనీర్లకే తెలుసన్నారు. ఎవరూ ప్రలోభాలు పెట్టినా డబ్బుకు ఆశపడొద్దని హెచ్చరించారు. 600 చదరపు మీటర్లు లోపే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని.. ఎక్కు జాగలో ఇళ్లు కడితే తర్వాత వచ్చే డబ్బులు ఇవ్వబోమన్నారు. మొత్తం నాలుగు దశల్లో నిధులు విడుదల అవుతుందన్నారు పొంగులేటి. గ్రౌండ్ లెవల్ లో ప్రతి ఇంటిని పరిశీలించే బాధ్యత యువ ఇంజనీర్లదేనన్నారు. ప్రతి సోమవారం అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల నిధులు రిలీజ్ చేస్తామన్నారు. డబ్బులు రిలీజ్ చేశాక ప్రతి ఇంటిని పరిశీలిస్తామని చెప్పారు.

# 42 సార్లు ఢిల్లీ వెళ్లినా ఏం లాభం

మొదటి పేజీ తరువాయి

జరిగే నష్టంపై నోరు మెదపకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. మరోవైపు ఉపాధి హామీ కూలీలకు నాలుగు నెలలుగా వేతనా లు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని.. వారి జీవితాలతో ఆడుకుంటు-ందని హరీష్‌రావు మండిపడ్డారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు కేంద్ర ప్రభుత్వం రెండు కలిసి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని హరీష్‌రావు ఆరోపించారు. రాష్ట్రానికి మంజూరైనా నరేగా పనిదినాలను కేంద్ర ప్రభుత్వం సగానికి తగ్గించడం శోచనీయమని అన్నారు. 2024-25లో రూ.12.22 కోట్ల పనిదినాలు మంజూరు చేయగా, ఈ సంవత్సరం కేవలం రూ. 6.5 కోట్ల పనిదినాలకే పరిమితం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 మంది ఎంపీలు ఉన్నా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నరేగా పనిదినాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 4 నెలల వేతనాలు చెల్లించాలని హరీష్‌రావు కోరారు.

## మద్దతు ధరలు లేక రోడ్డెక్కుతున్న అన్నదాతలు

**అమరావతి:** రాష్ట్రంలో కనీస మద్దతు ధరలు లభించక రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా వారి గోడును సీఎం చంద్రబాబు పట్టించుకోవడం లేదని వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. కనీస మద్దతు ధరలు లభించక, పెట్టిన పెట్టు-బడులూ రాక రైతులు అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నారు.. మీరు, మీ మంత్రులు, అధికార యంత్రాంగం కనీసం వారివైపు కన్నెత్తి కూడా చూడకపోవడం ధర్మమేనా? అని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. ఇక, మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జలు, రాగులు, వేరు శేనగ, టమోటా, అరటి, చీని, పొగాకు ఇలా ఏ పంట చూసినా కనీస మద్దతు ధరలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చొరవ చూపి, మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్న కనీస బాధ్యతను విస్మరించారని మండిపడ్డారు. పైగా డ్రామాలతో ఆ రైతులను నిలువునా మోసం చేస్తున్నారు.. ఇది న్యాయమేనా? అని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక, మిర్చి విషయంలో కూడా చంద్రబాబు రైతులను నమ్మించి మోసం చేశారని మాజీ ముఖ్యమంత్రి జగన్ పేర్కొన్నారు. మిర్చి కొనుగోలు అంశం కేంద్రం పరిధిలో లేకపోయినా, నాఫెడ్ కొనుగోలు చేస్తుందని మొదట నమ్మబలికారు.. క్వింటాకు రూ.11,781కు కొంటామని చెప్పి, ఒక్కపైసా కూడా ఖర్చు పెట్టకుండా రైతన్నలను మభ్యపెట్టారని తెలిపారు. అన్నం పెట్టే రైతులకు కూటమి ప్రభుత్వం సున్నం రాసిందన్నారు. మా హయాంలో ధరల స్థిరీకరణ నిధి కింద రూ.3 వేల కోట్లు- పెట్టి, ఐదేళ్లలో రూ.7, 796 కోట్లు- ఖర్చు చేశాం.. చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని కనీస మద్దతు ధరల జాబితాలో లేని పొగాకు సహా అనేక పంటల రైతులను ఆదుకున్నామన్నారు. మీరు కొత్తగా ఏం చేయకపోయినా, కనీసం మా విధానాన్ని కొనసాగించి ఉంటే రైతులకు ఊరట లభించేది కదా?.. పైగా ఈ ఏడాది బడ్జెట్లో రూ.300 కోట్లు-కేటాయించడం దారుణమని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. అయితే, ధాన్యం, కోకో, పొగాకు, ఆక్వా రైతులు ఆయా జిల్లాల్లో ఆందోళనలు చేస్తుంటే.. ఇప్పటికీ రోమ్ చక్రవర్తి ఫిడేలు వాయించినట్లు-గా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు. జనాభాలో 60 శాతం మంది ప్రజలు ఆధారపడే వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల అది తీవ్ర సంక్షోభానికి దారి తీస్తే, లక్షల మంది ఉపాధికి గండిపడితే దానికి బాధ్యత ఎవరు తీసుకుంటారు? అని ప్రశ్నించారు. కాగా, వెంటనే కూటమి ప్రభుత్వం తరఫున మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్నారు. కనీస ధరలు లభించని పంటల విషయంలో ప్రభుత్వమే జోక్యం చేసుకుని, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని జగన్ మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు.


## ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో ఆలస్యం

హైదరాబాద్: ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వల్లే హైదరాబాద్‌లో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ఆలస్యమైందని హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హిమాయత్ నగర్ ఆదర్శ బస్తీలో పౌరసరఫరాల దుకాణం 602లో లబ్ధిదారులకు సన్న బియ్యం ఆయన సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం నారాయణగూడ గాంధీ కుటీర్ వద్ద సన్న బియ్యం లబ్ధిదారుడు ఇంట్లో భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. భారతదేశంలో మొదటిసారి ధనవంతుడు, పేదవాడు అనే తేడా లేకుండా.. అందరూ సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉగాది పండగ నుంచి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమని.. ఈ పథకం పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. ఎన్నికల కోడ్ వల్ల ఏప్రిల్ నెలలో సన్న బియ్యం పంపిణీ చేయలేదన్నారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి హైదరాబాద్‌లోని 653 రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించామని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు ఇవ్వలేదని.. కనీసం మార్పులు చేర్పులు కూడా చేయలేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం కుల గణన సర్వే, ప్రజా వాణి అప్లికేషన్, రెగ్యులర్‌గా ఎమ్మార్వో ఆఫీస్‌ల నుంచి వచ్చిన అప్లికేషన్‌ల ద్వారా రేషన్ కార్డులు ఇచ్చే పక్రియ జరుగుతుందన్నారు. హైదరాబాద్ సమగ్ర అభివృద్ధిపై ముందుకు వెళ్తామన్నారు.

# ధాన్యం దిగుబడుల్లో తెలంగాణ నంబర్ వన్

మొదటి పేజీ తరువాయి

ప్రతి పేదవాడికి సన్న బియ్యంతో కడుపునిండా అన్నం పెడుతున్న ప్రభుత్వం తమదేనని.. ఎంత ఖర్చైనా సరే నిరుపేదలకు సన్న బియ్యం అన్నం అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక ఇరిగేషన్, వ్యవసాయ శాఖలకు ప్రాధాన్యత ఇస్తున్నామని.. ఇందులో భాగంగానే ఏ రాష్ట్రంలో పండని విధంగా తెలంగాణలో వానాకాలం, యాసంగిలో వరి పండిందని తెలిపారు. రాష్ట్రంలో 2.80 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు పండించారని.. రెండు సీజన్లలో రబీ, యాసంగి సీజన్లలో సన్న ధాన్యానికి రూ.500 రాష్ట్ర ప్రభుత్వం బోనస్‌ను ఇస్తోందని.. ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని పేర్కొన్నారు. ఎఫ్‌సీఐకు ధాన్యం అమ్మే రాష్ట్రాల్లో తెలంగాణే ముందు వరుసలో ఉందని తెలిపారు. దేవాధుల



ప్రాజెక్టును పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. దేవున్నపేట శివారులోని దేవాదుల పంప్ హౌస్‌ను కూడా సందర్శించామన్నారు. భద్రకాళి చెరువు పునరుద్ధరణ పనులను, సుందరీకరణ పనులను భారీ స్థాయిలో చేపట్టామని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక నీటిపారుదల శాఖను ప్రక్షాళన చేస్తున్నట్లు- తెలిపారు. ఈ శాఖలోని అన్ని సమస్యలను రెండేళ్లలో అధిగమిస్తామన్నారు. సీతమ్మసాగర్‌కు 68 టీ-ఎంసీల గోదావరి జలాలు కేటాయించామన్నారు. కేంద్రంతో అనేక సార్లు చర్చించి నీటి వాటాను దక్కించుకున్నట్లు ఉత్తమ్ తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను ఈ సీజన్‌లో పూర్తి చేస్తామన్నారు. రైతులకు నీరందించి సాగును సస్యశ్యామలంగా చేయడానికి కృషి చేస్తిన్నామన్నారు. రైతన్నల అద్భుతంగా పంటలను పండించారన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రైతుల నుంచి ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తోందని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులు అందరికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామన్నారు.

# ఘనంగా ఐఎన్టీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 03**చౌటుప్పల్ మండలంలో చిరు వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బోయ రామచందర్ పాల్గొని కేక్ కట్ చేసి గవర్నమెంట్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో వివిధ పరిశ్రమలలో ప్రభుత్వాన్ని నిబంధనల ప్రకారం కార్మికులకు రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల ఈ ప్రాంతంలో ఐఎన్టీయూసీ ఎప్పుడు కార్మికులకు అండగానే ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్య, ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ, ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు చామట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాంద్ పాషా, మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాల గణేష్ కూమర్, చిరు వ్యాపారుల ఐ ఎన్ టి యు సి సంఘం అధ్యక్షులు బోదుల యాదగిరి, పెయింటింగ్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు బందమీది ఎల్లయ్య, బోయ మల్లేష్, సాతిర్ రమేష్ బాబు, బోయ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# దోపిడి దొంగలను పట్టుకున్న పోలీసులు.

**కల్వకుర్తి మే 3 వార్త మిర్రర్ ప్రతినిధి:-** నాగర్ కర్నూలు జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు మరియు డి.ఎస్.పి కల్వకుర్తి గారి ఆధ్వర్యంలో సీఐ నాగార్జున, ఎస్సై మాదవరెడ్డి కలిసి తేదీ 21/04/2025 నాడు తుర్కలపల్లి గ్రామంలో జరిగిన ఇంటి దొంగల కేసును చాకచాక్యంగా చేదించారు. పోలీస్ వివరాల ప్రకారం నిందితుల:1) కొమ్మి యాదగిరి తండ్రి ఎల్లయ్య గ్రామం రాంరెడ్డిపల్లి,ఉర్కొండ మండలం.2) గోవిందు శివ కుమార్ తండ్రి మల్లయ్య గ్రామం రాంరెడ్డిపల్లి, ఉర్కొండ మండలం.3) బెల్లె శ్రీరామ్ తండ్రి సత్యం గ్రామం సంజాపూర్, కల్వకుర్తి మండలం.ఈ నిందితులను శనివారం మధ్యాహ్నం కల్వకుర్తిలో 3 గంటలకు పట్టుకున్నట్లు తెలియజేశారు. నేరస్తుల వద్ద నుండి రూ"2,40,000 రూపాయలు రికవరి చేయడం జరిగింది. నేరస్తుల వద్ద నుండి దొంగతనం చేయడానికి ఉపయోగించే పరికరాలు, షిఫ్టు డిజర్ కారుని,మూడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.




నేరస్తులు ఇదే కాకుండా కల్వకుర్తి లోని మార్గదర్శి కాలనీ లోని ఒక ఇంట్లో దొంగతనం చేసారు. మరియు జనగామ జిల్లాలో ఒక మోటార్ సైకిల్ దొంగతనం చేశారు. స్పెండర్ ప్లస్ బైక్ వారికి తెలియపరిచామని అన్నారు. అదేవిధంగా మార్గదర్శి కాలనీ లోని దొంగతనంలో రూ"10,000 రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నారు. వీరినీ అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని సిఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి తెలియజేశారు.

# భాస్కర్ రావు చేసిన అక్రమాలు అవినీతిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలి





## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజల, ప్రభుత్వ ఆస్తి... కెసిఆర్, భాస్కర్ సొత్తు కాదు

## మినీ రవీంద్ర భారతినీ కెసిఆర్ భారతిగా మార్చింది భాస్కర్ రావు

## కెసిఆర్ ను మెప్పించేందుకే కేసీఆర్ పేరు పెట్టి బినామి కాంట్రాక్టర్లు బిల్లులు తీసుకున్నారు

## కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ మే 3:-( వార్త మిర్రర్) :

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు చేసిన అక్రమాలు అవినీతిపై విచారణ జరిపి తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి కోరారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోనీ ఎన్ఎస్పి క్యాంపు లో గల మినీ రవీంద్రభారతి వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రవీంద్ర భారతి పక్కన ఏర్పాటు చేసిన కేసీఆర్ పేరును మున్సిపల్ అధికారులు తొలగించారని, కాంగ్రెస్ పార్టీకి, ఎలాంటి సంబంధం లేదన్నారు. మినీ రవీంద్ర భారతి ఆడిటోరియం కు కేసిఆర్ పేరు కూడా ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. 2006 నుంచి మినీ రవీంద్రభారతి పూర్తయింతవరకు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధుల నిధులతోనే పూర్తి చేయడం జరిగిందని వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. రూ.9.30 కోట్లతో మినీ రవీంద్ర భారతి అంటూ ఆడిటోరియం నిర్మించడం జరిగిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వానికి పార్టీకి ఎలాంటి సంబంధం లేనప్పటికీ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు కేవలం తన బినామి లకు, కాంట్రాక్టర్లకు, బిల్లులు ఇప్పించుకునేందుకే కళాభారతికి ముందు కేసీఆర్ పేరును పెట్టారని ఈ విషయం ప్రజలందరికీ తెలిసిందేనని అన్నారు. ప్రజలను మాయమాటలతో మభ్యపెట్టి సిద్ధహస్తుడు భాస్కర్ రావు అని విమర్శించారు. తెలంగాణ గురించి మాట్లాడే హక్కు బిఆర్ఎస్ నాయకులకు భాస్కర్ రావుకు లేదని వేణుగోపాల్ రెడ్డి అన్నారు. నల్గొండ డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం నల్గొండ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తాజా మాజీ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్, కాంగ్రెస్ మైనార్టీ సెల్ చైర్మన్ సలీం లు మాట్లాడుతూ భాస్కర్ రావు ఆయన తొట్టి గ్యాంగ్ మాటలను ప్రజలు పట్టించుకోరన్నారు. ప్రజల ప్రభుత్వ సొమ్ముతోనే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నిర్మించారని, ఏ పార్టీకి సంబంధం ఉండదన్నారు. మినీ రవీంద్రభారతి ప్రభుత్వ ఆస్తి అని అన్నారు. అవాకులు చవాకులు భాస్కర్ రావు మాట్లాడితే ప్రజల నుంచి గుణపాఠం తప్పదు అన్నారు. కాంట్రాక్టర్ల స్వలాభం కోసం పనిచేశారని, బిఆర్ఎస్ హయాంలో ఏ పని చేసినా నాణ్యత లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని, బిఆర్ఎస్ నాయకుల మాటలను ఖండిస్తున్నామన్నారు. 2014 లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా భాస్కర్ రావును మేమందరము కృషిచేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నీతి నిజాయితీ లేని వ్యక్తిగా మారి కాంగ్రెస్ పార్టీ పైనే విమర్శలు చేయడం తగదన్నారు. అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కలిసి రావాలని వారు కోరారు.సమావేశంలో మాజీ కౌన్సిలర్లు, ఆయా వార్డుల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు దేశిడి శేఖర్ రెడ్డి, పందిరి అనిత, కొమ్మన నాగలక్ష్మి, క్రికెటర్ జానీ, రవినాయక్, రామకృష్ణ, జావేద్, అమృతారెడ్డి, యాదగిరి, ఎండీ.మోయిజ్, ఎండీ.అబ్దుల్లా, ఉబ్బపల్లి కాశయ్య, శ్రీనివాస్ ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ అజహరుద్దీన్, పట్టణ అధ్యక్షుడు పర్వేజ్, ఫారూఖ్ మొహమ్మద్, బాసాని గిరి, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు ఆరిఫ్, సోషల్ మీడియా కన్వీనర్ పాదూరి శరత్, ఆలగడప గిరిధర్, బండి యాదగిరిరెడ్డి, గణేష్ పహాడ్ మాజీ సర్పంచ్ నాగునాయక్, గోదాల జానకిరామ్రెడ్డి, మేకల శ్రీనివాసరావు, గుంజ శ్రీను, నాగునాయక్, బూడిద సైదులు, గొట్టిముక్కల లక్ష్మణ్, గోవర్ధన చారి, చక్రి అవుట శీను, విష్ణు, బెజ్జం నాగరాజు, అశోక్ నాయక్ పాల్గొన్నారు.



## విజయ భేరిని మ్రోగించిన లింగంపల్లి నారాయణ పాఠశాల...

### శ్రమయేవ జయతే నారాయణ సంస్థల ఎ జిఎమ్ వేణుగోపాల్...

**శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :** :లింగంపల్లి నారాయణ పాఠశాల విద్యార్థులు అసాధారణమైన విజయాలను సాధించారు. మా విద్యార్థిని అక్షయ రాష్ట్ర స్థాయిలో 4 వ ర్యాంక్ ను సాధించింది. అంతేకాక, 114 మంది విద్యార్థులు 550 కి పైగా మార్కులను పొందారు. 160 మంది విద్యార్థులు 500 కి పైగా మార్కులను పొందారు. ఈ సందర్భంగా ఎ జి యం వేణుగోపాల్ ఆధ్వర్యం లో సక్సెస్ మీట్ ను నిర్వహించి, విద్యార్థులను అభినందించారు. ఈ ఫలితాలకు ముఖ్య కారణం అయిన తల్లిదండ్రుల అచంచలమైన అంకిత భావం, మరియు విద్యార్థులు ఉపాధ్యాయులు చేసిన కృషి అభినందిచదగినవి. అంతేకాక, 100% రిజల్ట్ ను కైవసం చేసుకుంది. ఇలాంటి ఫలితాలు అందించడంలో నారాయణ విద్యా సంస్థలు ఎప్పుడూ ముందు ఉంటాయని ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎ జి యం వేణుగోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యా సంస్థల డి జి యం గోపాల్ రెడ్డి , పాఠశాల ప్రిన్సిపల్ గుణవతి పట్నాయక్ , ఆర్ డి హెడ్ శ్రీలక్ష్మి , కోఆర్డినేటర్ బాల కృష్ణ , డీన్లు వెంకటేశ్వర్లు మరియు రాజేశ్వరి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పదో తరగతి లో 576 మార్కులు సాధించిన మనోజ్ కుమార్ కు 25 వేల బహుమతి ప్రకటించిన ట్రినిటీ యజమాన్యం...

**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 03**:చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ట్రినిటీ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న ఆర్ల మనోజ్ కుమార్ విద్యార్థి పదో తరగతి ఫలితాల్లో 576 మార్కులు సాధించి చౌటుప్పల్ మండలం మొదటి ర్యాంకు వచ్చినందున స్కూల్ యాజమాన్యం విద్యార్థి మనోజ్ కుమార్ కు 25 వేల రూపాయలు బహుమతి ఇవ్వడం జరిగింది. విద్యార్థి మనోజ్ కుమార్ మంచి మనసుతో అట్టి బహుమతిగా వచ్చిన 25 వేల రూపాయలను స్థానిక అమ్మానాన్న అనాథాశ్రమం కు నిత్యావసర సరుకులు ఆశ్రమ నిర్వాహకులు గట్టు శంకర్ కి అందజేశారు.ఈ కార్యక్రమంలో మనోజ్ కుమార్ తల్లిదండ్రులు ఆర్ల జంగయ్య మంజుల వినయ్ కుమార్ స్నేహ ట్రినిటీ స్కూల్ చైర్మన్ కే వి బి కృష్ణారావు ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజు, ఆశ్రమ నిర్వాహకులు గట్టు శంకర్ తదితరులు పాల్గొన్నారు



## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులు ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య...

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 03: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో ఎస్సీ వార్డ్ కాలనీ నుండి గోకారం ఈదుల వాగు వరకు ప్రధాన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చప్పిడి సంజీవరెడ్డి, పబ్బు శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పాలవమండల పరిధిలోని ఆదిల్ పేట్ గ్రామంలోని ఆకుల శ్రీను కు చెందిన ఆవు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కి గురై మృతి చెందింది.బాధిత రైతు శ్రీను తెలిపిన వివరాల ప్రకారం మేత కోసం వెళ్ళిన ఆవులు శనివారం మధ్యాహ్నం పోన్నారం గ్రామంలో విద్యుత్ వైరు తెగి పడటంతో ఆవు మృతి చెందిందని, ఆవు విలువ సుమారు యాభై వేలకు పైగా ఉంటుందని తెలిపాడు.కాయాకష్టంలో తోడుండే ఆవు చనిపోవడంతో రైతు కంటతడి పెట్టారు.ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరారు.మోహన్, గంగాపురం నాగేష్ గౌడ్, గుండు నరసింహ గౌడ్, బుట్టి కృష్ణ, బూడిద లింగస్వామి, భావండ్లపల్లి రాజు, వెంకటేష్, బాలగోని అశోక్, బావండ్లపల్లి రమేష, ఒగ్గు ముత్యాలు, ఒగ్గు బీరయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పదవి విరమణ పొందిన హెూం గార్డ్ కు ఆత్మీయ వీడ్కోలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 3: పోలీస్ శాఖలో హెూంగార్డ్ గా గత 34 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న రామచంద్రం ను శనివారం రోజున జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారన్నారు. సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ వేణు పాల్గొన్నారు.



## త్రాగునీటి సమస్యను పరిష్కరించాలి

**మందమర్రి మే 3: వార్త మిర్రర్ ప్రతినిధి** :మండలంలోని ఆదిల్ పేట గ్రామంలోని 1వ వార్డులో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. శనివారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామస్థులు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడారు. గత రెండు నెలలుగా కాలనీకి తాగు నీటి సరఫరా లేకపోవడంతో కాలని వాసులు తాగు నీటి కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సి వస్తుందని కాలని వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు తాగు నీరు సరఫరా చేస్తున్న పైపు లైన్లను తవ్వడంతో తాగు నీటి సరఫరా నిలిచి పోయింద ని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని కార్యదర్శికి విన్నవించినప్పటికి ఆయన పట్టించుకున్న దాఖలాలు లేవని వారు మండి పడ్డారు. మండల అధికారులు స్పందించి ప్రస్తుత వేసవిని దృష్టిలో పెట్టుకొని గ్రామంలో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ గిరిధర్ రావు కు అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు బొక్కల భవాని, దేవమ్మ, భారతి, లక్ష్మి, బొర్లకుంట మధులత, మల్లేపల్లి రాజక్క, గోదారి విజయ లు పాల్గొన్నారు.





## ఆంధ్ర నుండి వచ్చిన ధాన్యం లారీలు స్వాదీనం

డీఎస్పీ రాజశేఖరరాజు

**మిర్యాలగూడ, మే 3:- (వార్త మిర్రర్) :**

ఆంధ్ర నుండి అనధికారికంగా అక్రమంగా వచ్చిన 7 ధాన్యం లారీలను పట్టుకున్నట్లు డిఎస్పీ కె.రాజశేఖర్రాజు తెలిపారు. శనివారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. తెలంగాణలో ప్రభుత్వం ధాన్యానికి 500 బోనస్ ఇస్తున్నదని, ఎంఎస్పి వస్తుందన్న వాటిని అక్రమంగా పొందెందుకు దళారులు, మధ్యవర్తుల ద్వారా ధాన్యం లారీలలో తెలంగాణకు అక్రమంగా తరలిస్తున్నారని తెలిపారు. మిర్యాలగూడ డివిజన్లోని వాడపల్లి, నాగార్జునసాగర్ వద్ద రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చే వంద నుంచి 150 లారీల వరకు ధాన్యాన్ని వెనక్కి పంపించామని అయినప్పటికీ అక్రమ మార్గాన ధాన్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారని పేర్కొన్నారు. శనివారం చెక్ పోస్ట్ వాడపల్లి వద్ద ఆరు లారీలు సుమారు 2,200 బస్తాల ధాన్యాన్ని పట్టుకున్నామని తెలిపారు. ధాన్యాన్ని రవాణా చేస్తున్న, ప్రభుత్వాన్ని మోసం చేసిన మధ్యదళారులు, మధ్యవర్తులపై 7 కేసులు నమోదు చేశామని తెలిపారు. అనధికారికంగా అక్రమంగా ఎవరైనా ధాన్యం తరలిస్తే, తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో మిర్యాలగూడ రూరల్ సీఐ పీఎన్డి ప్రసాద్, ఎస్ఐలు లక్ష్మయ్య, బిక్షం, సంజీవరెడ్డి, ఏఎస్ఐ రాములునాయక్ ఉన్నారు.

## సూర్య ధన్వంతరి దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజలు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 3పంచమి జగద్గురువులు శ్రీ శంకరాచార్య జయంతి శంకరుడు సాక్షాత్తు శివుని అవతారమని నమ్మకం కనకాధార సోత్రం రచించిన వారు. ఇంతటి సద్గువురు పుట్టిన రోజు శుక్రవారం రోజున శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం నందు వెలసి యున్న మాతా ధనలక్ష్మిదేవి సేవలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి వారి అధ్వర్యంలో కుంకుమార్చన మరియు లలితా సహస్ర నామాల స్థోత్ర పారాయణం చేసారు. మాతలు అధిక సంఖ్య లో పాల్గొని అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పి%శీ%చారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వారా ఒకర్ని సెలెక్ట్ చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి అధ్వర్యంలో ఆశీర్వచనములతో సత్కరించడము జరిగి%శీ%ది. ఈ సందర్భంగా ఆలయ పూజారి చిల్కముక్కు నాగరాజు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం అమ్మవారి ప్రసాధంగా మాతలకు సమర్పించబడును. అలాగే మాతలు అందరు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించ గలరు. మన దేవాలయము సప్తమ బ్రహ్మోత్సవములు 08.05.2025 నుండి12.05.2025 వరకు జరుగును. అందులో భాగంగా 11.5.25 ఆదివారం రోజున అమ్మవార్ల కళ్యాణ మహెూత్సవము జరుగును. తదనంతరం అన్న ప్రసాదం కలదు. మీరు పోసిన ఓడి బియ్యాన్ని అన్న ప్రసాదంలో వినియెగించబడును, దాని ద్వార మీవంతుగా మీరు కొంత మందికి అన్న ప్రసాదం పెట్టిన వారు అవుతారు. ఈ విధంగా ప్రతి శుక్రవారం రోజు సూర్య ధన్వంతరి దేవాలయములో కుంకుమ పూజలు జరుగు చుండును. దీనికి ఎలాంటి రుసుము లేదు. కావలసిన పూజ సామాగ్రి దేవస్థానం వారు సమకూర్చ గలరు. మరియు రవాణా సౌకర్యం కలదు. అధిక సంఖ్యలో భక్తులు మహిళా మణులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయ గలరని అన్నారు. ఈ కార్యక్రమములో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్.డా.వడ్లగట్ల రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్, ధర్మకర్త భారతాల రాజసాగర్, అలయ అర్చకులు చిలుకముక్కు నాగరాజు మరియు మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, భారతాల గీత, జయశ్రీ, అన్నపూర్ణ, సంధ్య, పద్మావతి, భారతి, సుమన, లక్ష్మి పాల్గొన్నారు.

## మిర్యాలగూడ నూతన తహసీల్దారూ బాధ్యతలు చేపట్టిన సంతోష్ కిరణ్






ర్యాలగూడ తహసీల్దార్ గా సంతోష్ కిరణ్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఆయనను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈ నెల ఒకటిన ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు తహసిల్దారుగా పనిచేసిన ఎన్.హరిబాబు నల్గొండకు బదిలీ చేయగా ఆయన స్థానంలో దేవరకొండలో పనిచేస్తున్న సంతోష్ కిరణ్ ను మిర్యాలగూడకు బదిలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం మర్యాదపూర్వకంగా నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ ను కలిసి ఆశీస్సు పొందారు. తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన ఆయనకు డిప్యూటీ తహశీల్దార్లు ప్రవీణ్ కుమార్, రజినీకాంత్, సీనియర్ అసిస్టెంట్ ఎంఎ.మతీన్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు టి. రామకృష్ణ, సత్యనారాయణ, జెఎ అశోక్, కంప్యూటర్ ఆపరేటర్ సత్యలు స్వాగతం పలికారు.

## పంచాయతీలకు పాలక వర్గాలు లేక, ప్రభుత్వ నిధులు రాక గ్రామంలో సమస్యలు తిష్ట వేస్తున్నాయి

### గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి గ్రామాల్లో మచ్చుకైనా కనపడటం లేదు.!

బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి: యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామాల్లో సమస్యలను పరిష్కరించేందుకు నిధులు లేక, ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సమస్యలకు నిలయాలుగా మారుతున్నాయి. పలు గ్రామాలకు పంచాయతీ కార్యదర్శులు కూడా లేకపోవడంతో ఇన్చార్జ్ కార్యదర్శులతో నెట్టుకొట్టుస్తున్నారు. నాడు గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి గ్రామాల్లో మచ్చుకైనా కనబడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్



ర్యాకల శ్రీనివాస్ హరితహారంతో గ్రామాలు ఎంతో పచ్చదనంతో ఉండేదని నేడు గ్రామాల్లో ఆ పచ్చదనం కనబడడం లేదని ఆరోపించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలందచీశీఅవగో ఎన్నో గ్రామపంచాయతీలో వీధిలైట్లు కూడా వెలగడం లేదని అన్నారు. గత ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు పరిశుభ్రతకై కేటాయించిన ట్రాక్టర్లు నడపడానికి కూడా ఈ ప్రభుత్వానికి చేతకాక పోవడం విడ్డూరమని ఆరోపించారు. గత ప్రభుత్వంలో రైతులు ఏ సీజన్ లో ఏ పంటలు వేయాలి రైతు సమస్యలను పరిష్కరించుకోవడానికి రైతు భవన్ లో సమావేశాలు జరిగేటివి అని అన్నారు నేడు రైతు భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్ధ్యంలో గ్రామాల్లో ఉన్న చెత్త చదరాన్ని డంపింగ్ కేంద్రాలకు చేరేలా గత ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని ఆ కృషిని ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని అన్నారు. ప్రతి ఎమ్మెల్యే గ్రామాలు పర్యటించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

## పదవ తరగతి ఫలితాల్లో వనస్థలిపురం "శ్రీ ఆదిత్య ఐఐటి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థుల విజయకేతనం



ఎల్బీనగర్, 3 మే : వనస్థలిపురం హిల్ కాలనీలోని శ్రీ ఆదిత్య ఐఐటి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించి విజయకేతనం ఎగురవేశారు. ఈ ఫలితాల్లో 572/600 మార్కులతో శ్రీజారెడ్డి, 564/600 మార్కులతో యశ్వంత్, 563/600 మార్కులతో ప్రజ్వల్, 562/600 మార్కులతో అమృత, 560/600 మార్కులతో హన్సిక, వాగిస్ లు అత్యుత్తమ మార్కులు సాధించారు. పాఠశాలకు చెందిన మొత్తం 41 మంది విద్యార్థినీ, విద్యార్దులు 500/600పైగా మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా శ్రీ ఆదిత్య విద్యా సంస్థ చైర్మన్ కె.ఎస్.వి సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడంలో శ్రీ ఆదిత్య ఆధ్యాపక బృందం నిరంతర కృషి, విద్యార్థినీ, విద్యార్థుల పట్టుదలతో ముందుకు సాగుతుందని, అందులో భాగంగానే పాఠశాల విద్యార్దులు అత్యుత్తమ మార్కులు సాధించారని తెలిపారు. పాఠశాల విద్యా దశ నుండే చక్కటి క్రమశిక్షణ, నైపుణ్యం సాధించాలంటే సాధ్యమైనంత వరకు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండి చదివి నప్పుడే భవిష్యత్తులో ఉత్తమ పౌరులలుగా ఎదుగుతారన్నారని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# హిందూ స్మశాన వాటికల్లో సమస్యలను పరిష్కరించాలి



**కల్వకుర్తి మే 3 వార్త మిర్రర్ ప్రతినిధి:-** హిందూ స్మశాన వాటికలను అభివృద్ధి చేయాలని బిజెపి నాయకులు కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ షేక్ మహమ్మద్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణంలోని హిందూ స్మశానవాటికలను పట్టించుకునే నాధుడే లేడని కనీస సదుపాయాలు లేక హిందువులు తీవ్ర ఆవేదనకు గురి అవుతున్నారు. కల్వకుర్తి పట్టణంలోని స్మశాన వాటికలలో కనీస సదుపాయాలైన కరెంటు లైట్లు కుళాయి నీళ్లు దుస్తులు మార్చుకునే గదులు లేవు స్మశాన వాటికలకు రక్షణగా కాటికాపర్లు కూడా లేరని స్మశాన వాటికలు అన్ని కూడా కంపచెట్లతో చెత్తాచెదారంతో నిండిపోయాయి. సమాధి కోసం గుంత తవ్వడానికి కంపచెట్లను తొలగించడానికి జెసిబి లు వాడాల్సిన పరిస్థితి ఏర్పడింది.పట్టణంలో ఎవరైనా హిందువు చనిపోతే స్మశాన వాటికకు తీసుకెళ్లడానికి మున్సిపాలిటీలో ఒకే వాహనం ఓకే వాటర్ ట్యాంకర్ఉన్నాయి. ఒకే రోజు ఇద్దరు లేదా ముగ్గురు చనిపోతే తమ వంతు కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి దాపురించింది.2019లో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా స్మశాన వాటికలను పునరుద్ధరించాలని జీవో తెచ్చింది స్మశాన వాటికల కోసం ప్రత్యేక నిధులు కేటాయించింది. కానీ కల్వకుర్తి పట్టణంలో గల హిందూ స్మశాన వాటికలు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడ్డాయి ఒక్కరూపాయి కూడా అభివృద్ధికి కేటాయించలేదు.గత కేసీఆర్ ప్రభుత్వం గానీ ఇప్పటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం గానీ హిందువులకు ఎలాంటి విలువ ఇవ్వలేదు. కనీసం చనిపోయిన తర్వాత అయినా హిందువులను ప్రశాంతంగా దహన సంస్కారాలు చేసుకునే సౌకర్యాలు సదుపాయాలు కల్పించాలని అలాగే కల్వకుర్తి పట్టణంలో రోజు రోజుకు పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తు అవసరాలకోసం10 ఎకరాలలో అన్ని హంగులతో నూతనంగా స్మశానవాటికను నిర్మించాలని బిజెపి పార్టీ డిమాండ్ చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొగిలి దుర్గాప్రసాద్, గుర్రాల రాంభూపాల్ రెడ్డి, నరేడ్ల శేఖర్ రెడ్డి, బోడ నరసింహ, సూర్య కృష్ణ గౌడ్, గన్నోజు బాబిదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ఈటల రాజేందర్ ని అవమానించినందుకే శిలాఫలకం తొలగింపు

## మేము గ్రంథాలయ శాఖ అధికారులను ప్రశ్నిస్తుంటే బిఆర్ఎస్ నాయకులు ఎందుకు భుజాలు తడుముకుంటున్నారు

## బి.యన్ రెడ్డి నగర్ లో దిగజారుడు రాజకీయాలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు -

## బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు కొంతం నవ కిషోర్ రెడ్డి



**ఎల్బీనగర్, 3 మే :** ఈ నెల 1వ తేదీన ఎన్జీవోస్ కాలనీ గ్రంథాలయ ప్రాంగణంలో గ్రంథాలయ భవనం యొక్క శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకంలో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ పేరును ప్రోటోకాల్ ఉల్లంఘిస్తూ తీవ్రంగా అవమానించారని బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు కొంతం నవ కిషోర్ రెడ్డి గుర్తు చేశారు. శనివారం బి.యన్.రెడ్డి నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రోటోకాల్ కు విరుద్ధంగా ఎమ్మెల్యే తర్వాత ఎంపీ పేరును పెట్టడంతో పాటు చిన్న చిన్న అక్షరాలతో పెట్టడం దుర్మార్గమన్నారు . దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గమైన మల్కాజ్గిరి నుంచి అత్యధిక ఓట్ల మెజార్టీలతో గెలిచిన ఎంపీ ఈటెల రాజేందర్ ని అవమానించడం సిగ్గుచేటని ఆరోపించారు. ఈ విషయమై బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి గ్రంథాలయ శాఖ అధికారులను ప్రశ్నించగా ఒకరిపై ఒకరు అబద్ధాలు చెప్పి తమకు సంబంధం లేదన్నట్లుగా తప్పించుకున్నారని అన్నారు. అందుకోసమే శిలాఫలకం కూల్చివేత చర్యలకు పూనుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని వివరించారు. దీనికి స్పందించాల్సిన ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ లేదా గ్రంథాలయ శాఖ అధికారులు కానీ టీఆర్ఎస్ నాయకులు భుజాలు తడుము కుంటూ ముందుకు రావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని ఆరోపించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తన చోటామోటా అనుచరులతో చదువు సంధ్య లేని సన్నాసులతో బిజెపి నాయకుల పై వ్యక్తిగత విమర్శలకు దిగడం హేయమైన చర్యని ఖండిస్తున్నామన్నారు. శిలాఫలకాలు పగలగొట్టే సంస్కృతి తమది కాదని, తామేదో శుద్ధ పూసలమన్నట్టుగా మాట్లాడడం బి ఆర్ ఎస్ నాయకులకు తగదని అన్నారు. 2023లో మనసురాబాద్ డివిజన్లో షటిల్ షెడ్ నిర్మాణం శిలాఫలకంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పేరు లేదని ఆ శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన చరిత్ర బిఆర్ఎస్ నాయకులు మరిచిపోయారా అని నవ కిషోర్ రెడ్డి గుర్తు చేశారు. ఆ సంఘటన నేపథ్యంలో ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ లో కేసు కూడా నమోదు అయ్యిందని, బి.ఎన్.రెడ్డి నగర్ లో ఉన్న కళ్ళులేని కబోదుల్లాగా వ్యవహరిస్తున్న బిఆర్ఎస్ నాయకులు దానిని గుర్తు చేసుకోవాలని హితవు పలికారు. సచివాలయ నగర్ సిమ్మింగ్ పూల్ శిలాఫలకంపై టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అరవింద్ రెడ్డి పేరు ఎలా వచ్చిందని, ఏ హోదాలో ఆ పేరును పెట్టారని ఆయన ప్రశ్నించారు. ఎలాంటి అర్హత లేని వ్యక్తి పేరు శిలాఫలకాలపై పెడుతూ భారత పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీ పేరు అవమానిస్తే మేము ఎలా సహిస్తామని అన్నారు. పార్టీ కోసం పార్టీ నాయకత్వాన్ని రక్షించు కునేందుకు ప్రతి బిజెపి కార్యకర్త సైనికుల్లా ముందుకు సాగాలని గుర్తు చేశారు. మా స్థానిక బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ చేస్తున్న అభివృద్ధిని ఓర్చుకోలేక కావాలని టార్గెట్ చేస్తూ చిల్లర రాజకీయాలు చేస్తున్న బి ఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెప్పే రోజులు ముందే ఉన్నాయని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు, సీనియర్ నాయకులు శంకర్ గౌడ్, శ్రీధర్ రావు, జైపాల్ రెడ్డి, శివ శంకర్ గౌడ్, మహేందర్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, సుధీర్, కామేష్,వెంకట్ రెడ్డి,ప్రభాకర్, రాజేంద్రప్రసాద్, రమేష్, మధుసూద, విజయ్, కిషోర్ కుమార్, గౌరీ శంకర్, సురేష్ కుమార్, సాయి శంకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు కోసం దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలి...

## సిహెచ్ లక్ష్మీనారాయణ జిల్లా కార్యదర్శి ....



**నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి.:** తెలంగాణ రాష్ట్రంలో రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు, లేబర్ కోడ్స్ రద్దుకై మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేటు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) నల్గొండ జిల్లా కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసు జిల్లా రోడ్ ట్రాన్స్పోర్ట్ కార్యాలయ ఏవో కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 12 లక్షల మంది రవాణా రంగ కార్మికులు పనిచేస్తున్నారని వీరందరి సంక్షేమం కోసం ప్రభుత్వం ఒక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి ప్రమాద బీమా, పెన్షన్, ఆరోగ్య బీమా తదితర సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం రవాణా రంగాన్ని బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు అప్పజెప్పడానికి తహతలాడుతుందని విమర్శించారు. నూతన మోటార్ వాహన చట్టం 2019 ద్వారా విపరీతమైన ఫైన్స్ వేస్తున్నారని హిట్ అండ్ రన్ తో రోడ్డు ప్రమాదాలకు డ్రైవర్లనే బాధ్యులుగా చేస్తూ పెద్ద నేరాలకు వేసే శిక్షలను ఫైన్స్ వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డీజిల్ పెట్రోల్ ధరలు స్పేర్ పార్ట్స్ సీట్ టాక్స్ రోడ్ టాక్స్ విపరీతంగా పెంచి రవాణా రంగాన్ని తీవ్ర సంక్షోభం వైపు నడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై రవాణా రంగ కార్మికులు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మికుల సంక్షేమ బోర్డు కోసం మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో రవాణా రంగ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ జిల్లా అధ్యక్షులు పెంజర్ల సైదులు, జిల్లా నాయకులు అద్దంకి నరసింహ,జి నవీన్ తదితరులు పాల్గొన్నారు.




## మృతుని కుటుంబానికి ఆర్ ఎస్ కే ఫౌండేషన్ ఆర్థిక చేయూత

### ఆధైర్య పడవద్దు అండగా ఉంటా - ఆర్ ఎస్ కే ఫౌండేషన్ అధినేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

**యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి :**భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామానికి చెందిన గుండె గల్ల ఆంజనేయులు అకాల మరణం చెందగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు,సామాజికవేత్త, ఆర్ ఎస్ కే ఫౌండేషన్ అధినేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ వారి నివాసానికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి,5000/ వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు అధైర్య పడవద్దు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు



## పరిశుద్ధ కార్మికులకు అండగా ఉందాం

### కాంగ్రెస్ నాయకులు ఎల్. వెంకటేష్ ముదిరాజ్

**శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :** శేరిలింగంపల్లి నియోజకవర్గం లో నీ గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల శ్రీకృష్ణ కాలనీలో జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ చేసిన గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎల్. వెంకటేష్ ముదిరాజ్. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల దినోత్సవం సందర్భంగా పరిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉదయమే లేచి చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను ఎక్కడికి అక్కడ శుభ్రపరుస్తూ వారు పనిలో నిమగ్నమై పోతారు వారిని గౌరవించుకోవడం మన బాధ్యత అంటూ తెలియజేశారు.



## ఘనంగా కృష్ణ మూర్తి చారి జన్మదిన వేడుకలు

**శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :**బిజెపి సీనియర్ నాయకులు మరియు కంజర్ల కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ చైర్మన్ కంజర్ల కృష్ణమూర్తి పుట్టినరోజు వేడుకలను బీహెచ్ఈఎల్ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ అంజి రెడ్డి, బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షు రాలు గోదావరి, మరియు క్రైమ్ బ్రాంచ్ ఏసిపీ కిరణ్ కుమార్, గూడెం మధు సూదన్ రెడ్డి, అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగ రెడ్డి, పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్,అఫ్జల్, పృథ్వీరాజ్, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మదన్మోహన్ చారి, అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాధం, సుదర్శన్ చారి, బిజెపి 111 మరియు 112 డివిజన్ నాయకులు ,రాజేందర్ చారి, శ్రీనివాస్ చారి, నవీన్ చారి, చంద్రయ్య చారి, అంజయ్య చారి, సాయి వెంకట హర్ష చారి, సాయిబాబా చారి, శ్రీకాంత్ చారి,మధు చారి, దేవేందర్ చారి, నరసింహా చారి, మరియు ఇతర బిజెపి నాయకులు, కార్యకర్తలు, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సోద రులు, ఇతర కాలనీ ప్రెసిడెంట్లు పాల్గొనీ కృష్ణ మూర్తి చారికి జన్మదిన శుభాకాం క్షలు తెలిపారు. కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ తన పుట్టినరోజు వేడుకలకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతు పెద్దమ్మ అమ్మవారి దయతో అందరూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు.

## నేడు మిర్యాలగూడలో నీటిపారుదల పౌరసరఫరాల శాఖలపై మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి సమీక్ష

### హాజరు కానున్న ఎంపి రఘువీర్, ఎమ్మెల్యేలు

**మిర్యాలగూడ, మే 3:- (వార్త మిర్రర్)** మిర్యాలగూడ పట్టణంలో ఈ నెల 4న రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్డు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు నీటిపారుదల, పౌరసరఫరాల సమీక్ష సమావేశం నిర్వహించ నున్నారనీ అధికార ప్రకటనలో తెలిపారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వెంకట్ రెడ్డిలు హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుండి ఉదయం 9:10 గంటలకు హెలికాప్టర్ లో బయలు దేరి కోదాడకు 10 గంటలకు చేరుకుని అక్కడ వడ్డెర ఓబన్న విగ్రహావిష్కరణ, వంద పడకల ఆసుపత్రి స్థలం పరిశీలన, కోదాడ నియోజకవర్గం నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని, 11:50 గంటలకు అక్కడ బయలు దేరి నకిరేకల్ చేరుకుని అక్కడ నుండి 1:00 గంటలకు మిర్యాలగూడకు బయలు దేరి 1:10 గంటలకు మిర్యాలగూడ చేరుకుని ఎస్పి కన్వెన్షన్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ధాన్యం కొనుగోలు, నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. మిర్యాలగూడ నుండి సాయంత్రం 4:30 గంటలకు హెలికాప్టర్ లో తుంగతుర్తి నియోజకవర్గంలో తాటిపాముల గ్రామంలో 4:40గంటలకు చెక్ డామ్ కం బ్రిడ్జి, సిసి రోడ్డు, డ్రైన్, ప్రభుత్వ పాఠశాల భవనాలకు శంకుస్థాపన చేయనున్నట్లు అక్కడ నుండి 6:30 గంటలకు బేగంపేట విమానాశ్రయంకు చేరుకుంటారని తెలిపారు.మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు ఎస్పీ కన్వెన్షన్ లో జరిగే ఉమ్మడి నల్గొండ జిల్లా నీటిపారుదల శాఖ, పౌర సరఫరా శాఖ సమీక్ష సమావేశంలో మంత్రులతో పాటు నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొంటారని మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

# బంగారం మళ్లీ తగ్గిందా.. పెరిగిందా?

దేశంలో భారీగా పెరిగి తారాస్థాయికి చేరిన బంగారం ధరలు (Gold Prices) నెమ్మదిగా దిగివస్తున్నాయి. వరుస తగ్గుదలలతో పసిడి కొనుగోలుదారుల్లో ఉత్సాహం తిరిగొచ్చింది. మూడు రోజులుగా వరుసగా తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు నేడు (మే 3) స్థిరంగా ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు, డాలర్‌తో రూపాయి మారకం రేటు, స్థానిక డిమాండ్ వంటి అంశాలు భారత్‌లో పసిడి ధరలపై ప్రభావం చూపుతున్నాయి. మే 3 నాటికి దేశంలోని ప్రధాన నగరాల్లో 24 క్యారెట్, 22 క్యారెట్ బంగారం ధరలు ఈ విధంగా ఉన్నాయి..

తెలుగు రాష్ట్రాల్లో.

.- 24 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.95,510

- 22 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.87,550హైదరాబాద్ సహా తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో బంగారం ధరలు స్థిరంగా ఉన్నప్పటికీ, స్థానిక జ్యువెలరీ షాపుల్లో మేకింగ్ ఛార్జీలు,జీఎస్టీ కారణంగా కొంత వ్యత్యాసం కనిపిస్తుంది. నిన్నటితో పోలిస్తే వీటి ధరల్లో నేడు ఎలాంటి మార్పు లేదు.




**చెన్నైలో..**

- 24 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.95,510
- 22 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.87,550

చెన్నైలో బంగారం ధరలు ఇతర నగరాలతో పోలిస్తే కొంచెం ఎక్కువగా ఉన్నాయి. ఇక్కడ పోర్ట్ సౌకర్యాలు, డిమాండ్ ఈ ధరలను ప్రభావితం చేస్తున్నాయి. నిన్నటితో పోలిస్తే వీటి ధరల్లో నేడు ఎలాంటి మార్పు లేదు.

**ఢిల్లీలో..**

- 24 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.95,660
- 22 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.87,700

ఢిల్లీలో బంగారం ధరలు రవాణా ఖర్చులు, స్థానిక ట్యాక్స్‌ల కారణంగా కొంత ఎక్కువగా ఉన్నాయి. అయితే ఈ నగరంలో బంగారం కొనుగోలుదారులు హాల్‌మార్క్ ఆభరణాలపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. నిన్నటితో పోలిస్తే వీటి ధరల్లో నేడు ఎలాంటి మార్పు లేదు.

**ముంబైలో..**

- 24 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.95,510
- 22 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.87,550

ముంబైలో బంగారం ధరలు స్థానిక డిమాండ్,





## సింగరేణి కార్మికుడి కుమారుడికి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్

**సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 3..** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రామకృష్ణాపూర్ పట్టణం లో ఆర్కే ఫైౖ సింగరేణి గనిలో కార్మికుడిగా పని చేసినటువంటి తోట సదానందం విజయలక్ష్మి దంపతుల కుమారుడైనటువంటి తోట శ్రీనివాస్ కి ఉస్మానియా యూనివర్సిటీ లో డాక్టరేట్ పొందడం జరిగింది. ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్లో "డిజైన్ అండ్ డెవలప్మెంట్ ఆఫ్ కోఆర్డినేటెడ్ కంట్రోల్ ఆఫ్ మల్టీ లెవెల్ ఇన్వెర్టర్స్ ఇన్ ఏ డిస్ట్రిబ్యూటెడ్ ఎనర్జీ సిస్టం" అనే ఏరియాలో ప్రొఫెసర్ పి సతీష్ కుమార్ మరియు ప్రొఫెసర్ కె. కృష్ణవేణి పర్యవేక్షణలో పరిశోధన పూర్తిచేసి గౌరవ డాక్టరేట్ పొందడం జరిగింది. కుటుంబ సభ్యులు, పలువురు విద్యార్థులు ,స్నేహితులు శ్రీనివాసుని అభినందించడం జరిగింది

## వాణిజ్య ఒప్పందంపై ఆశలతో లాభాలు



ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్ శుక్రవారం లాభాలతో ముగిసింది. అమెరికా - భారత్ వాణిజ్య ఒప్పందంపై ఆశలు, రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లు, విదేశీ ఇన్వెస్టర్ల వరుస కొనుగోళ్ల అంశాలు కలిసొచ్చాయి. సెన్సెక్స్ 260 పాయింట్లు పెరిగి 80,502 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 13 పాయింట్లు బలపడి 24,347 వద్ద నిలిచింది. ఉదయం సానుకూలంగా మొదలైన సూచీలు ట్రేడింగ్ ప్రారంభంలోనే భారీ లాభాలు ఆర్జించాయి.ఐటీ, బ్యాంకుల షేర్లకు డిమాండ్ లభించడంతో ఒక దశలో సెన్సెక్స్ 936 పాయింట్లు బలపడి 81,178 వద్ద గరిష్టాన్ని అందుకుంది. నిఫ్టీ 255 పాయింట్లు ఎగసి 24,589 వద్ద ఈ ఏడాది గరిష్టాన్ని నమోదు చేసింది. అయితే ద్వితీయార్థంలో గరిష్ట స్థాయిల వద్ద లాభాల స్వీకరణ చోటు చేసుకోవడంతో లాభాలు తగ్గాయి. అంతర్జాతీయ ఈక్విటీ మార్కెట్లు సానుకూలంగా ట్రేడవుతున్నాయి. % బీఎస్‌ఈలో రంగాల వారీగా సూచీల్లో సర్వీసెస్ 1.67%, ఆయిల్‌అండ్‌గ్యాస్ 0.69%, ఇంధన 0.57%, ఐటీ ఇండెక్సు అరశాతం పెరిగాయి. టెలికమ్యూనికేషన్ 2%, కన్జూమర్ డ్యూరబుల్స్ 1.66%, విద్యుత్, యుటిలిటీ 1%, మెటల్, రియల్టీ సూచీలు అరశాతం నష్టపోయాయి. మిడ్‌క్యాప్ 1.67%, స్మాల్ క్యాప్ సూచీ 0.07 శాతం పతనమయ్యాయి. మార్చి క్వార్టర్ నికరలాభం 4% వృద్ధి నమోదుతో అదానీ పోర్ట్స్-సెజ్ షేరు 4% పెరిగి రూ.1,267 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 6% ఎగసి రూ.1,295 వద్ద గరిష్టాన్ని తాకింది. సెన్సెక్స్, నిఫ్టీ సూచీల్లో అత్యధికంగా లాభపడిన షేరు ఇదే.

# కథన రంగంలో ఏఐ చిందులు




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అన్ని రంగాల్లోనూ ప్రవేశించింది. ఏఐ సినిమా పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోంది. చిత్ర నిర్మాణంలోని ప్రతి అంశాన్ని మరింత అద్భుతంగా తీర్చిదిద్దుతుండడంతోపాటు సినిమాపై ప్రేక్షకుల అంచనాలను పెంచుతోంది. సృజనాత్మక ప్రక్రియలను మెరుగుపరచడం, వర్క్‌ఫ్లోలను ఆప్టిమైజ్ చేయడం, వీక్షకుల అనుభవాలను విశ్లేషించడం ద్వారా ఏఐ ఒక శక్తివంతమైన సాధనంగా మారుతోంది. కృత్రిమ మేధ సినిమా ప్రీ-ప్రొడక్షన్, ప్రొడక్షన్, పోస్ట్ ప్రొడక్షన్, డిస్ట్రిబ్యూషన్, ఆడియన్స్ ఇంటరాక్షన్‌ను ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసుకుందాం.

ప్రీ ప్రొడక్షన్

స్క్రిప్ట్ రైటింగ్, కాస్టింగ్, స్టోరీబోర్డింగ్.. వంటి ప్రీ ప్రొడక్షన్ పనుల్లో ఏఐ సాయం చేస్తోంది. స్క్రిప్ట్‌బుక్, ప్లాటగాన్ వంటి సాధనాలు స్క్రిప్ట్‌ను విశ్లేషించడానికి, బాక్సాఫీస్ పనితీరును అంచనా వేయడానికి, భావోద్వేగ అంశాలు, సంభాషణ ఆధారంగా కథలో మెరుగుదలను సూచించడానికి నేచురల్ ల్యాంగ్వేజ్ ప్రాసెసింగ్ (ఎన్‌ఎల్‌పీ)ను ఉపయోగిస్తున్నాయి. ఇది సినీ రచయితలు తమ కథలను మెరుగుపరచడానికి, నిర్మాతలు బడ్జెట్లను సమర్థవంతంగా ేక టా ం ు ు ం చ ్ డా ని కి సహాయపడుతుంది.కాస్టింగ్.ఏఐ వంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్‌లు దర్శకులు ఎంచుకున్న పాత్రలకు వర్చువల్‌గా నటులను గుర్తించేందుకు వారి ముఖాల కవళికలను విశ్లేషిస్తుంది. స్టోరీబోర్డర్ వంటి ఏఐ ఆధారిత సాధనాలు స్క్రిప్ట్‌లను విశ్లేషించి విజువల్ డ్రాఫ్ట్‌లను అందిస్తాయి. ఇది దర్శకులు సన్నివేశాలను ముందుగానే విజువలైజ్ చేయడానికి, సినిమాను త్వరగా చిత్రీకరించడానికి సాయం చేస్తుంది.

ప్రొడక్షన్‌జి

ప్రొడక్షన్ సమయంలో విజువల్ ఎఫెక్ట్స్ (వీఎఫ్‌ఎక్స్), సినిమాటోగ్రఫీ, సెట్ డిజైన్లను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మారుస్తోంది. డాల్.ఈ, మిడ్‌జర్నీ వంటి జనరేటివ్ ఏఐ మోడల్స్ సినిమాలోని సన్నివేశాలకు అనుగుణంగా వర్చువల్‌గా వాస్తవికతను జోడిస్తున్నాయి. వీఎఫ్‌ఎక్స్‌లో ఏఐ రోటోస్కోపింగ్, మోషన్ క్యాప్చర్, డీ-ఏజింగ్(నటుల వయసు తగ్గినట్టు చూపడం) వంటి పనులను సులభతరం చేస్తుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కెమెరా కదలికలను ఆటోమేట్ చేస్తుంది. సీన్ ఆధారంగా లైటింగ్ సెటప్‌లను సూచించడం ద్వారా సినిమాటోగ్రఫీని మెరుగుపరుస్తుంది.

పోస్ట్ ప్రొడక్షన్

ఎడిటింగ్, కలర్ గ్రేడింగ్, సౌండ్ డిజైన్లను ఆటోమేట్ చేయడం ద్వారా ఏఐ పోస్ట్ ప్రొడక్షన్‌ను క్రమబద్ధీకరిస్తుంది. అడోబ్ ప్రీమియర్ ప్రో ఆటో రిఫ్రేమ్ వంటి సాధనాలు ఇందుకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. కృత్రిమ మేధ సాధనాలు రా-ఫుటేజీని విశ్లేషిస్తాయి. కీలక దృశ్యాలను గుర్తిస్తాయి. సరైన విధంగా ఎడిట్ చేస్తాయి. ఐజోటోప్ ఆర్‌ఎక్స్ వంటి ఏఐ సాధనాలు బ్యాగ్రౌండ్ సౌండ్‌ను తొలగిస్తాయి. వాస్తవిక సౌండ్ ఎఫెక్ట్స్‌ను క్రియేట్ చేస్తాయి. వాయిస్‌ఓవర్లను మెరుగుపరుస్తాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత డబ్బింగ్ ప్లాట్‌ఫామ్‌లు సహజసిద్ధమైన ట్రాన్స్‌లేషన్‌లను అందిస్తాయి. ఇది ప్రపంచంలోని ప్రేక్షకులకు సినిమాను మరింత అందుబాటులోకి తెస్తున్నాయి.

డిస్ట్రిబ్యూషన్ అండ్ మార్కెటింగ్

సినిమాను ఎలా మార్కెటింగ్ చేయాలి.. ఎలా డిస్ట్రిబ్యూషన్ చేయలనే అంశాలను ఏఐ పునర్నిర్మిస్తోంది. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వంటి స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌ల్లో వ్యూయర్‌షిప్‌ను విశ్లేషించడానికి ఏఐ అల్గారిథమ్‌లు ఉపయోగపడుతున్నాయి. వ్యక్తిగత వినియోగదారుల కోసం



## వివాహ వేడుకలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్

**సంస్థాన్ నారాయణపూర్ మే 3 :**( వార్త మిర్రర్ ) నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు చుక్క అనిల్ వివాహం ఏపూర్ గ్రామానికి చెందిన వలిగొండ స్వాతి తో గుడిమల్కాపూర్ లోని బాలాజీ పంక్షన్ హాల్ లో జరిగింది. ఈ వివాహ వేడుకలకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ డాక్టర్ ఆర్.బి.రాములు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదగిరి,యువజన కాంగ్రెస్ మండల నాయకులు నాతి లక్ష్మణ్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల నాయకులు రేవనపల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాల లోనే నాణ్యమైన విద్య

వార్త మిర్రర్ ప్రతినిధి మే 3:ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్లాపూర్ ఆధ్వర్యంలో 2025 -26 విద్యా సంవత్సరంనకు గాను బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ సెక్రెటరీ ఆదేశాల మేరకు ఇంటర్ ఫస్ట్ ఇయర్ అడ్మిషన్ డ్రైవ్ లో భాగంగా శుక్రవారం రోజున గొర్రెపల్లిలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు. పదవ తరగతి పాసైన విద్యార్థుల అందరి ఇంటికి వెళ్లి పిల్లలతోనూ మరియు వారి తల్లిదండ్రుల తోనూ మాట్లాడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాల్సిందిగా అధ్యాపకులు కోరారు. ఇందులో భాగంగా ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ, నాణ్యమైన విద్య, స్కాలర్షిప్, అనుభవజ్ఞులైన అధ్యాపకులు తదితర విషయాల గురించి పిల్లలకు వారి తల్లిదండ్రులకు వివరించి చెప్పడం జరిగింది. బి.రాజేశం రసాయన శాస్త్ర అధ్యాపకులు, ఏ. శ్రీనివాస్ వృక్షశాస్త్ర అధ్యాపకులు, వెంకటేశ్వర్లు చరిత్ర అధ్యాపకులు పాల్గొన్నారు.



## పదవ తరగతి టాపర్ లను సన్మాణించిన బీజేపీ నాయకులు

**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 3:** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని రామాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో చదివి పదవ తరగతిలో ఉత్తమ మార్కులు పొంది ప్రథమ స్థానం సాధించిన ఎనుగంటి ప్రసన్న లక్ష్మి, ద్వితీయ స్థానం సాధించిన కట్కం అక్షయ లను బీజేపీ నాయకులు ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తమ మార్కులు సాధించి, గ్రామానికి మంచి పేరు తెచ్చిన విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు. బిజెపి నాయకులు మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్, మాజీ ఉపసర్పంచ్ ఆర్మూరు నరేందర్, నాయకులు కోల శంకర్, బోయిని నరేందర్, ఎనుగంటి నాగరాజు, పట్టిమల్ల శ్రీనివాస్, బంటి, కటకం రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ శిలాఫలకం ధ్వంసం చేసిన కార్పోరేటర్ లచ్చి రెడ్డి ని వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలి వనస్థలిపురం ఏసిపి, ఇన్స్పెక్టర్ కు వినతిపత్రం అందజేసిన బి.ఆర్.ఎస్ నాయకులు

**ఎల్బీనగర్, 3 మే :** ప్రభుత్వ శిలాఫలకాన్ని కూల్చివేసిన బి.ఎన్.రెడ్డి నగర డివిజన్ కార్పొరేటర్ లచ్చిరెడ్డిని అరెస్టు చేసి జైలుకు పంపాలని బి ఆర్ ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మే 1 వ తేదిన ఎన్జీవోస్ కాలనీ లైబ్రరీ గ్రౌండులో 1.95 లక్షల నిధులతో నూతన లైబ్రరీ భవనానికి శంకుస్థాపన చేసిన తరువాత బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, చంపాపెట్ డివిజన్ డివిజన్ కార్పోరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి, బిజెపి రంగారెడ్డి జిల్లా అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి మరియు వారి అనుచరులు రౌడియిజం ప్రదర్శిస్తూ, అభివృద్ధికి ఆటంకం కలిగే విధంగా శంకుస్థాపన శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన సందర్భంగా సదరు సంఘ విద్రోహ శక్తులు ప్రజల ఆస్తిని ధ్వంసం చేసి నందుకు గాను నాన్ బెయిలబుల్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరుతూ వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఏసిపి, సిఐ ని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బిఆర్ఎస్ పార్టీ బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో కలిసి రాజ పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో వనస్థలిపురం భారాసా పార్టీ అధ్యక్షులు చింతల రవి కుమార్ గుప్తా, వర్కింగ్ ప్రసిడెంట్ లగ్గోని శ్రీధర్ గౌడ్, ఎల్బీనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు రవి ముదిరాజ్, మల్లేష్ గౌడ్, డివిజన్ పార్టీ ప్రధాన కార్యదర్శి మువ్వ సతీష్ చౌదరి, యువజన విభాగం అధ్యక్షులు మునగాల రాఘవేందర్ రావు, ఉపాధ్యక్షులు గౌరిశెట్టి మనోజ్ కుమార్, దయాకర్ ముదిరాజ్, గంగం శివశంకర్, సుధాకర్ యాదవ్, శశిధర్ రెడ్డి, ఆనంద్ రాజ్, మధుసూధన్ రెడ్డి, పోగుల రాంబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు గంగం రాజు, అర్షద్, జుబేర్, రషీద్, బోయపల్లి శ్రీకాంత్ రెడ్డి, గడల శేఖర్, రాజా యాదవ్, భాస్కర్ గౌడ్, సురేష్, రాంకోటి, శంకర్, కుంచాల రాంబాబు, పారంద శ్రీకాంత్, ప్రకాష్ గౌడ్, జమదగ్ని యువజన విభాగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.